కథ

# నాన్నా... ప్లీజ్



గొల్లపూడి రాజ్యలక్ష్మి

నాలుగురోజులుగా వట్టి నీళ్లతో కడుపు నింపుకుని వున్నాడేమో... నిస్ప్రాణగా పార్క్‌లో బెంచిమీద పడుకుని వున్నాడు మోహన్. ఎవరో ముసలాయన వచ్చి మోహన్‌ని లేపి బెంచిని పై కండువాతో దులిపి విశ్రాంతిగా కూర్చొని పేపర్ విప్పి చదువుకోసాగాడు.

ఓమూలగా ఒదిగి కూర్చున్న మోహన్‌కి తన పరిస్థితి మీద తనకే జాలేసింది.

'హాయిగా ఇంట్లో కడుపులో చల్ల కదలకుండా వుంటూ ఒకటీ అరా డబ్బులు అమ్మ దగ్గర అడుక్కుని సినిమాలకీ, సిగరెట్లకీ తగలేస్తూ ఊరంతా బలాదూర్ తిరుగుతూ మహారాజులా పోజు కొట్టే తనకేనా ఈ దురవస్థ?' అసలిదంతా ఆ రాజుగాడి వల్లనే జరిగింది.

"హైదరాబాద్ పోదాంరా! సినిమాల్లో చేరిపోయామంటే బోలెడంత డబ్బూ... పేరూ... అబ్బ... అసలా లైఫే వేరు. నువ్వు అచ్చు హీరోలా వుంటావురా! నాకు సైడ్ క్యారెక్టర్ అయినా రాకపోదు. అసలు... మన పర్సనాల్టీ చూసి... ఎవరైనా సరే... డంగైపోయి... వేషం ఇచ్చేస్తారు" అంటూ రోజూ ఊదరగొట్టి తనలో ఏవేవో ఆశలు పుట్టించాడు. వాడి మాటలు నమ్మి బీరువాలో ఉన్న డబ్బు, అమ్మ గొలుసూ దొంగిలించి రాజు గాడితో కలిసి హైదరాబాద్ రైలెక్కాడు. పదిహేను రోజు లయ్యేసరికి చేతిలో వున్న డబ్బులన్నీ అయిపోయాయి.



సినీ మాయాలోకంలోని మాటలు చూశాక, సినిమా మైకం వదిలిపోయింది.

తనకన్నా గొప్ప పర్సనాల్టీ వున్నవాళ్లు, నటనలో శిక్షణ పొందినవారు బోలెడుమంది వేషాలు రాక, సినిమా స్టూడియోల చుట్టూ తిరుగు త ుం టె ...త న ని వట్టించుకునేవా ళ్లెవరూ అక్కడ లేరని అర్థ మైంది. పరిస్థితి అర్థమయ్యాక రాజు 'ఇంటి కెళ్లిపోదాం' అన్నాడు.

ఇంటి కెళ్తే జరగబోయే సన్మానం తెలుసు కనుక తను రానన్నాడు.

'ఒకటా, రెండా...పదివేలు దొంగతనం చేశాడు. పైగా అమ్మ గొలుసు...ఇంటికెళ్తే నాన్న నాలుగు పీకినా పీకు తాడు' అనుకుని రాజుగాడ్ని పంపించేశాడు.

ఇంతకాలం శారీరక శ్రమ చేసే అవసరం లేకపోవడంతో చెయ్యలేదు. ఇప్పుడూ చెయ్య బుద్ధి కాలేదు. చేతిలో పైసా లేదు. ఏం చెయ్యాలి?

ఆకలి బాధకు తాళలేక, దొంగతనం చేద్దామని, ఓ షాప్‌లోకి వెళ్లి పట్టుబడి చావు దెబ్బలు తిన్నాడు.

ఈ కుక్కబతుకు కంటే ఇంటిదగ్గర తండ్రితో చీవాట్లే నయమన్న జ్ఞానోదయం అయింది తనకు.

వెంటనే తన ఊరెళ్లే ట్రైన్ ఎక్కేశాడు టికెట్ కొనకుండానే. టికెట్ కలెక్టర్ పట్టుకుని మధ్యలో దింపేశాడు. నాలుగురోజు లా ఊళ్లో తిరిగి తిరిగి అలిసిపోయి ఈ పార్క్‌లో బెంచిపై తేలాడు ...నిట్టూర్చాడు మోహన్.

తన బతుకును సింహావలోకనం చేసుకుంటున్న మోహన్ దృష్టి ముసలాయన చదువుతున్న పేపర్‌మీద పడింది. చివరిపేజీలోని ఆ ఫోటో...సుపరిచితంగా తోచి మరికాస్త పరిశీలనగా చూశాడు.

'ఆ ఫోటో...అవును...తనదే' కుతూహలంగా... ముసలాయన పక్కగా కూర్చుని పేపర్లోకి తొంగిచూశాడు మోహన్.

'కనబడుట లేదు--

'ఈ ఫొటోలోని కుర్రవాడి ఆచూకీ తెలిపినవారికి తగిన బహుమతి ఇవ్వబడును....

'నాన్నా! మోహన్! నీమీద నాకేం కోపం లేదు. నువ్వెక్కడున్నా వెంటనే ఇంటికి రా! నీ మీద బెంగతో అమ్మ మంచం పట్టింది. నిన్ను చూడాలని కలవరిస్తోంది. వెంటనే వచ్చెయ్యి.

నీతండ్రి... కుటుంబరావు'

మోహన్ కళ్లు మెరిశాయి.

ఆనందం పట్టలేకపోయాడు.

'ఇప్పుడింక ఏ సందేహం లేకుండా ఇంటి కెళ్లిపోవచ్చు. తనని ఎవరూ ఏమీ అనరు. పైగా... పొరపాటున అన్నా...మళ్లీ పారిపోతానని బెదిరించ వచ్చు. ఇంకెవ్వరూ న న్నేమైనా అనడానికి సాహసించరు...' పక్కనున్న ముసలాయన్ని చేత్తో తట్టి "సార్...ఈ ప్రకటన చూడండి. ఈ ఫొటో నాదే! కొన్ని కారణాలవల్ల ఇల్లు వదిలి వచ్చేశాను. ఈ ప్రకటన చూశారు కదా! నే నర్జంటుగా ఇంటి కెళ్లాలి. రైలు ఛార్జీలకు డబ్బు ల్లేవు. మీరు దయవుంచి ఓ వంద రూపాయ లివ్వండి. మా నాన్నకు చెప్పి మీకేదో ఒక బహుమ తిప్పిస్తాను" అంటూ వేడుకున్నాడు.

మోహన్ మాటలు విన్న ముసలాయన చటుక్కున లేచి అతన్ని ఎగాదిగా చూసి ఏదో సణుక్కుంటూ అక్కడ్నించి వెళ్లిపోయాడు.

ఆ తరవాత ఎంతోమందిని అడిగి చూశాడు మోహన్. లాభం లేకపోయింది.

చివరికి ధైర్యం చేసి టికెట్ కొనకుండానే ట్రెయిన్ ఎక్కేశాడు. ఈసారి ఏ టికెట్ కలెక్టరూ పట్టుకోకపోవడంతో గమ్యస్థానం చేరాడు.

❄ ❄ ❄

దీపాలు పెట్టేవేళ, దుమ్ము కొట్టుకున్న బట్టలతో, పెరిగిన గడ్డంతో కళ్లల్లో ప్రాణం పెట్టుకుని పిచ్చాడిలా గుమ్మంలో అడుగుపెట్టిన మోహన్ని చూసి ఇంట్లో సంచలనం రేగింది.

తల్లి మోహన్ని కౌగలించుకుని ఏడ్చింది. తండ్రి, బామ్మ, చెల్లెలుకూడా కంట తడి పెట్టు కున్నారు. మోహన్ మాసిన బట్టలు విప్పి ఫ్రెష్‌గా స్నానం చేసి వచ్చేలోగా లేని ఓపికనంతా తెచ్చుకుని తల్లి వేదవతి వేడివేడిగా అన్నం, మోహన్ కిష్టమైన గుత్తొంకాయకూర, మామిడి కాయ పప్పు, టమాటా చారు వండి పెట్టింది.

చెల్లెలూ, నాయనమ్మ అందరూ ఆప్యాయంగా మాట్లాడారు. తండ్రి మాత్రం మౌనంగా ఉండిపోయాడు. చాలారోజుల తరువాత కడుపు నిండా తిని, కంటినిండా నిద్రపోయాడు మోహన్.

❄ ❄ ❄

రెండు నెలలు గడిచిపోయాయి. ఈ రెండు నెలలూ వేళ కింత తిని ఇంట్లో కూర్చోవడంతో మళ్లీ మామూలు మనిషయ్యాడు మోహన్.

మళ్లీ అతని బుర్రలో సిగరెట్స్, పేకాట, ఫ్రెండ్సూ...ఇలాంటి పాత వ్యాపకాలు మెదల సాగాయి. తల్లిని బెదిరించి డబ్బులు తీసుకుని తగలెయ్యడం మొదలెట్టాడు.

తల్లి కాళ్లావేళ్లా పడి బతిమిలాడింది చెడు సావాసాలు వదిలెయ్యమని. బుద్ధిగా చదువుకో మని ప్రాధేయపడింది. దేనికీ కరగలేదు మోహన్.

పైగా నాన్నమ్మకీ, తల్లికీ, తండ్రికీ వార్నింగ్ ఇచ్చాడు. "నన్నేమైనా అన్నా, నా దారికి అడ్డొచ్చినా నే నిల్లు వదిలి పారిపోతాను. మీరు మళ్లీ పేపర్ ప్రకటన లిచ్చినా నేను ఇంటికి తిరిగి రాను. జాగ్రత్త..." అంటూ. అదతనికి తిరుగులేని బ్రహ్మాస్త్ర మైపోయింది. అందరూ అత న్నేమైనా అనడానికి భయపడి వదిలేశారు.

దాంతో అతను మరింత విజృంభించాడు. పక్కింటి పాపారావుగారి కూతురికి ప్రేమలేఖ రాశాడు. అది తెలిసిన పాపారావు ఇంటిమీద కొచ్చి ముక్కచీవాట్లు పెట్టిపోయాడు.

ఆరోజు తండ్రి కుటుంబరావు, "చూడు మోహన్! అయిందేదో అయిపోయింది. పోయిన టెన్త్ క్లాస్ పూర్తిచేసి ఏదైనా కంప్యూటర్ కోర్సులో చేరు. వాళ్ల కాళ్లూ వీళ్ల కాళ్లూ పట్టుకుని ఎక్కడో అక్కడ చిన్న ఉద్యోగ మిప్పిస్తాను. అల్లరి చిల్లరి పనులు చేసి న న్నప్రదిష్టపాలు చేయకు. ఆఫీసులోనూ, బైటా అంతా నీ గురించే అడుగుతున్నారు. 'మీ అబ్బాయి ఇంట్లోంచి పారిపోయి, మళ్లీ వచ్చాట్ట కదా...కుదురుగా వుంటున్నాడా?' అని." అంటూ మోహన్ని గట్టిగా మందలించాడు.

మోహన్ తెగ చిరాకు పడిపోయాడు. "వాళ్లకేం పనీపాటా లేదా? నా గురించి చింత వాళ్లకెందుకో. చదువు...చదువు అని నా ప్రాణాలు తియ్యకండి. ఆ పుస్తకాలు చూస్తేనే పరమబోర్..."

"మరెట్లాగురా? చదువులేనిదే ఉద్యోగం రాదు. ఉద్యోగం రానిదే బతకడం ఎలాగూ?" ఆవేదనగా అడిగాడు కుటుంబరావు.

"అబ్బ...ఉద్యోగం లేకపోతే ఏం పోయింది, నేను నీకు ఒక్కగానొక్క కొడుకుని. చెల్లాయి నో గంతకు తగ్గ బొంతను చూసి పెళ్లి చేసి పంపిస్తే, ఇక మిగిలేది నే నొక్కడ్నేగా నీ ఆస్తికి వారసుడ్ని. నువ్వు సంపాదించిందంతా నాకేగా! హాయిగా న న్నిట్లా వుండనివ్వు. మళ్లీ నన్ను వత్తిడి చేశావంటే...కొంపలోంచి పారిపోతాను..." అన్నాడు అక్కడ్నుంచి లేచి పోబోతూ.

కోపం తారాస్థాయికి చేరుకుంది కుటుంబరావుకి. "పోరా...పో...ఉండి ఉద్ధరించేదేముందిట? నలుగుర్లో నవ్వులపాలు చేస్తున్నావు మమ్మల్ని. కొంపలోంచి పోతే

### చర్మం వేడెక్కే సూత్రం



కనిపెట్టారు కొందరు శాస్త్రజ్ఞులు. దాంతో బ్యూటీ మార్కెట్‌లో ముఖానికి రాసుకుంటే చర్మాన్ని వేడెక్కించే మాస్క్ ప్రవేశించింది. అది ముఖానికి రాసుకోగానే చర్మం కాస్త వేడెక్కి, దాని వల్ల రక్తకణాలు కొద్దిగా తెరచుకుని, లోపలికి వెళ్లి శుభ్రం చేస్తుంది. చర్మరంధ్రాలు తెరచుకోవటం వల్ల చర్మానికి కాంతి కలుగుతుంది.

ఎస్.

కళ్లెదుట లేవన్న బాధ తప్ప, మరేం వుండదు. ఎక్కడికి పోతావో పో...ఇప్పుడే వెళ్లిపో..." అన్నాడు.

గతుక్కుమన్నాడు మోహన్ 'అరె... ఇదేంటి? కథ ఇట్లా అడ్డం తిరిగింది? ఇంట్లోంచి పారిపోయాక నేను పడ్డ అవస్థల్ని తల్చుకుంటేనే భయమేస్తోంది. హాయిగా తండ్రి సంపాదిస్తూంటే కూర్చుని తినడం మరిగి, కష్టపడాలంటే... అమ్మో...తనవల్ల కాదు...' మనసులో మథన పడడం మొదలెట్టాడు మోహన్.

ఇంతలో తల్లి వేదవతి, నానమ్మ కుటుంబరావు మీద విరుచుకుపడ్డారు.

"కుర్రాడు...తెలిసీ తెలియని వయసు. వాడేదో తెలీక తప్పులు చేస్తూంటే మెల్లగా నచ్చచెప్పాలి గానీ ఇంట్లోంచి పొమ్మంటారా? ఆ మాటనడానికి మీకు నోరెలా వస్తోంది? ఒక్కగానొక్క కొడుకు... వంశాంకురం...వాడ్ని దూరం చేయాలని చూస్తారా?" అంటూ కళ్లనీళ్లు పెట్టుకున్నారు.

'అమ్మయ్య...రక్షించారు...వీళ్లు అడ్డుపడకపోతే, నా గతి ఏమయ్యేది? ఇటు ఇంట్లో ఉండాలంటే ప్రెస్టేజ్ క్వశ్చన్; వెళ్లిపోవాలంటే...అమ్మో" ఊపిరి పీల్చుకున్నాడు మోహన్.

కుటుంబరావు ధుమధుమలాడుతూ "మీరిలా వెనకేసుకు రాబట్టే వాడలా ఎందుకూ పనికి రాకుండా తయారయ్యాడు. వాడ్ని బాగుపరచడం ఇంక ఎవరితరం కాదు...కన్నందుకు అనుభవించాల్సిందే" అంటూ హాల్లో కెళ్లి పడక్కుర్చీలో వాలిపోయాడు.

కాస్సేపయ్యాక కోపం తగ్గాక ఆలోచనలో పడ్డాడు కుటుంబరావు 'వీడ్నెలా మార్చాలి?... ఏం చేయాలి?' అన్న ఆలోచన ఆయన మెదడును తినెయ్యసాగింది.

❄ ❄ ❄

వారం రోజుల్నుంచీ వేదవతి అన్నం నీళ్లు ముట్టకుండా మంచంలో పడి ఉంది. కన్నీరు మున్నీరుగా ఏడుస్తోంది. "నాకూ...నా పిల్లలకూ ఏం దారి దేవుడో" అని శోకాలు పెడుతోంది.

కుటుంబరావు తల్లికూడా మంచాన పడింది బెంగతో. ఉన్నట్టుండి కుటుంబరావు కనబడకుండా పోవడమే ఈ పరిస్థితులకు కారణం.

మోహన్ తండ్రి గురించి ఊరూవాడా గాలించాడు. ఆఫీసులో ఎంక్వైర్ చేశాడు.

ఆఫీసు వాళ్లుకూడా అతని లీవ్ గురించిగానీ, ఆచూకీ గురించిగానీ ఇన్ఫర్మేషన్ ఏదీ లేదన్నారు.

ఇంట్లో ఉన్న కొద్దిపాటి డబ్బూ అయిపోయింది. నెలాఖరు కావడంతో సరుకులన్నీ నిండుకున్నాయి. తండ్రి కనపడడం లేదన్న బెంగ ఒకటి, చేతిలో డబ్బు లాడక పోవడం ఒకటీ మోహన్ని నిలువనీయడం లేదు.

ఎప్పుడూ తననే సపోర్ట్ చేసే తల్లీ, నానమ్మా ఇప్పుడు తనని తిట్టినతిట్టు తిట్టకుండా తిడుతున్నారు.

"నీవల్లే...ఆయన వెళ్లిపోయుంటారు. ఉన్నన్నాళ్లూ విలువ తెలియలేదు. సంపాదించి పోస్తుంటే తేరగా కూర్చుని తిని ఆయ న్ననలు లెక్కజేసేవాడివి కావు. చూడిప్పుడేమైందో! ఎలా బతుకుతాం మనం? నీకా చదువుసంధ్య ల్లేవు. కానీకి కొరగావు. ఎదుగుతున్న చెల్లెలు. ఆ మహారాజు అండ లేకుండా నీలాంటి పనికిమాలిన వాడితో ఈ బాధ్యత ల్నెలా గట్టెక్కించను? ఎక్కడి కెళ్లారో తెలీదు. ఏమైపోయారో తెలీదు. అసలున్నారో...లేదో..." వెక్కెక్కి ఏడవసాగింది వేదవతి.

మోహన్‌కి ఏం మాట్లాడాలో అర్థం కాలేదు. ఆలోచించసాగాడు. ఇంట్లోంచి వెళ్లిపోతే సంపాదించడం కష్టం. అలా అని దొంగతనాలు చేసే ధైర్యం లేదు. ఫ్రెండ్సెవరూ ఆదరిస్తారన్న నమ్మకం లేదు.

సడన్‌గా అతని ఆలోచనా విధానంలో మార్పొచ్చింది. 'నాన్న చెప్పినట్లు కొంచెం చదువుకుని వుంటే ఈ తిప్పలుండేవి కాదు కదా! ఆయన చెప్పిన మాట విని సక్రమంగా ఉండి ఉంటే తండ్రి ఇలా వెళ్లిపోయేవాడు కాదు కదా! అసలు తనవల్లే ఆయన ఇల్లు విడిచి వెళ్లుంటారా? ఆహా...అక్షరాలా అందుకే వెళ్లిపోయుంటారు. నాన్న క్లోజ్‌ఫ్రెండ్సూ, పరిచయస్థులూ అందరూ తనే కారణమంటున్నారు. ఆయ నెప్పుడూ తన గురించిన ఆలోచనలూ, బెంగతో కుంగిపోతూ వుండేవారని అంటున్నారు. 'ఇప్పటికైనా బుద్ధొచ్చిందా?' అని అడుగుతున్నారు.

'వాడు మారకపోతే...నేనే ఏదో ఒకటి చేస్తాను' అని ఫ్రెండ్స్‌తో అంటూండేవారట.

'కొంపదీసి నాన్న...ఆత్మహత్య?'

'నో... అలా జరగడానికి వీల్లేదు. నాన్న బ్రతికే వుండాలి. చల్లగా వుండాలి...'

ఆలోచనలతో మోహన్ బుర్ర వేడెక్కసాగింది.

కాస్సేపయ్యాక అంతర్మథనంలోంచి బయట పడి ఓ నిశ్చయానికొచ్చాడు.

❄ ❄ ❄

పత్రికాఫీసుకి వెళ్లి ఓ ప్రకటన ఇచ్చాడు.


"నాన్నా!

నే నిప్పుడు పూర్తిగా మారిపోయాను. నువ్వు చెప్పినట్లే వింటాను. చెడు స్నేహాలు వదిలేస్తాను. ను వ్వెక్కడున్నా వెంటనే తిరిగొచ్చెయ్యి. మే మందరం ఎంతో ఆత్రంగా ఎదురు చూస్తున్నాం.

నాన్నా... ప్లీజ్! త్వరగా వచ్చెయ్యవూ? నువ్వు గర్వపడేలా మారిపోయిన ■

## ఎవరా 'మిస్టరీ' యువతి?

పాత చిత్రాలను రీమేక్ చెయ్యటం బాలీవుడ్‌లో ఇటీవల జోరైంది. కొంత కాలం క్రితం తయారై సూపర్ హిట్టయిన 'రాజా హిందుస్తానీ' చిత్రం చాలా కాలం క్రితం వచ్చిన 'జబ్ జబ్ ఫూల్ ఖిలే' చిత్రానికి నకలు. ఈ చిత్రం తీసిన ధర్మేశ్‌దర్శన్ ఇప్పుడు మరో పాత చిత్రాన్ని తీయబోతున్నాడు సరికొత్తగా. అది అశోక్‌కుమార్-మాలాసిన్హా-సునీల్‌దత్ చేసిన 'గుమ్‌రాహ్.' దారి తప్పి



పోతున్న భార్యను అదుపులో పెట్టుకునేందుకు ఓ భర్త వేసిన ఎత్తులు ఈ చిత్రంలో కనిపిస్తాయి. అనిల్‌కపూర్, అక్షయ్‌కుమార్, కరీనాకపూర్ ముఖ్య తారాగణం. పాత చిత్రంలో శశికళ కూడా వుంది. శశికళ పాత్రను చేయవలసిం దెవరో అనేది సమస్య. ప్రియాంకాచోప్రా, రవీనాటండన్, సెలీనాజాట్లీ... ఇట్లా బోలెడుమంది ననుకుని, చివరికి సెలీన చేయాలని తేల్చారు. ఇందులో పాత చిత్రంలో నిరూపరాయ్ చేసిన పాత్రను సుష్మితా సేన్ చేస్తుందట. మరి ఎవరెంత బాగా చేస్తారో చూడాల్సిందే!

ఎస్.